క్లుప్తంగా

ఫైర్ సర్వీస్‌లో డ్రైవర్‌గా రఫీ ఎంపిక



మేళ్లచెరువు : తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవల ప్రకటించిన ఫైర్ సర్వీస్‌లో మండలంలోని కందిబండ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ షేక్ రఫీ డ్రైవర్‌గా ఎంపికయ్యాడు. రఫీ 5వ జోన్‌లో 15 వ ర్యాంక్ సాధించి ఉద్యోగం సాధించాడు. పదవ తరగతి చదివిన రఫీ ఓపెన్‌లో ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ ఉద్యోగ సాధనే లక్ష్యంగా ఖాళీ సమయంలో చదివాడు. కాగా, రఫీకి వివాహం జరిగింది. ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబాన్ని పోషించుకుంటూనే ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు అతన్ని అభినందించారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌ఐ రవీందర్

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని రాంపురం రోడ్డులో దాత చిగుర్ల నర్సయ్య– స్వర్ణలత దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఎస్‌ఐ రవీందర్‌నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సరికొప్పుల నాగేశ్వర్‌రావు, నాయకులు తాళ్ల సురేష్‌రెడ్డి, సైదులు, నారాయణ, పాండు నాయక్, కోటేశ్వర్‌రావు, సురేష్, శ్రీనివాస్‌చారి, కిషన్, సతీష్, యశ్వంత్ తదితరులు ఉన్నారు.

కల్యాణ మండపం నిర్మాణ పనులకు శంకుస్థాపన

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి అనుబంధంగా దాతల సహకారంతో చేపట్టిన శ్రీసీతారాముల కల్యాణ మండపం నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బి.వెంకటరత్నం, కేవీఎస్‌ఎన్ గుప్తా, చెన్నూరు బాబు, మోహన్‌రావు, సూరిబాబు, అప్పారావు, శ్రీనివాసరావు, ఉపేందర్, పూజారి మురళీమోహన్‌శర్మ, ప్రధా న అర్చకులు వరదాచార్యులు పాల్గొన్నారు.

మెడల్స్ సాధించిన విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ యాజమాన్యం

హుజూర్‌నగర్ : నల్లగొండ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో ఇటీవల జరిగిన తైక్వాండో పోటీల్లో స్థానిక గ్రీన్ ఉడ్ స్కూల్ విద్యార్థులు గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారు. కాగా శుక్రవారం స్కూల్ యాజమాన్యం టి.మర్రెడ్డి, రాజారెడ్డి, కృష్ణారావులు గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు నున్నగొప్పుల జై.వర్షన్‌రెడ్డి, గొల్లగోపు గౌతం కృష్ణ, సిల్వర్ మెడల్ సాధించిన శ్రీవర్షిత్, గొల్లగోపు హర్షిత్, బ్రౌన్ మెడల్ సాధించిన కీర్తి నిరూప్‌లను అభినందించారు.

సహజసిద్ధ పద్ధతులతో కూరగాయల సాగు

చిలుకూరు : సహజసిద్ధ పద్ధతులతో కూరగాయల సాగు చేయవచ్చని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మొలుగూరి గోపయ్య తెలిపారు. శుక్రవారం నడిగూడెం మండలంలోని శీతలతండాలో కూరగాయలు సాగు చేస్తున్న రైతులకు ప్రకృతి వ్యవసాయంపై ఆయన అవగాహన కల్పించి మాట్లాడారు. ఎలాంటి రసాయన ఎరువులు ఉపయోగించకుండా భూసారం పెరగాలంటే పశువుల పెంట, ద్రవ జీవామృతం, ఘన జీవామృతం ఉపయోగించాలని సూచించారు. చీడ, పీడల నివారణకు అందుబాటులో లభించే ఆకులతో నీమాస్త్రం, వేపగింజల కషాయం, దశపత్ర కషాయం తదితర వాటిని ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



రవి మృతదేహం

ముదిగొండ: ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వెంకటాపురం సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. కోదాడకు చెందిన రవి(55) పని నిమిత్తం ఖమ్మం వెళ్లి ద్విచక్ర వాహనంపై తిరుగు పయనమయ్యాడు. ఈ క్రమంలో ఖమ్మం–కోదాడ జాతీయ రహదారిపై ఆయన బైక్‌ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన రవి అక్కడికక్కడే మృతి చెందాడు. ముదిగొండ పోలీసులు కేసు నమోదు చేశారు.

మహనీయుడు.. బాబూ జగ్జీవన్‌రామ్

కోదాడ : దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని, ఉప ప్రధానిగా ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివని పలువురు నేతలు అన్నారు. శుక్రవారం కోదాడలో జగ్జీవన్‌రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ ప్రధాన రహదారిపై గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, ఏర్నేని బాబు, కందుల కోటేశ్వరరావు, పార సీతయ్య, పంది తిరపయ్య, కాంపాటి శ్రీనివాస్, గంధం యాదగిరి, చింత బాబుమాదిగ, గంధం పాండు, చీమ శ్రీను, కర్ల సుందర్‌బాబు, ఏపూరి రాజు, కొండపల్లి ఆంజనేయులు, రాము, మెదర లలిత, గుండెపంగు రమేష్, మిట్టగడుపుల ముత్యాలు, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్

కోదాడరూరల్ : బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్గీవన్‌రామ్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల సందర్భంగా శుక్రవారం మండలంలోని గుడిబండలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, భిక్షం, గామయ్య, నాగరాజు, సైదులు, నరోత్తమరెడ్డి తదితరులు ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో..

కోదాడలోని తహసీల్దార్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తహసీల్దార్ సాయాగౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీటీ చల్లా శ్రీనివాస్, సంధ్యారాణి, బాబా సిబ్బంది ఉన్నారు.

చిలుకూరులోని హరిజనవాడలో..

చిలుకూరు : సామాజిక సంఘసేవ కర్త, మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం చిలుకూరులోని హరిజనవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, హరిజనవాడవాసులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో..

మునగాల : మండలంలోని పలు గ్రామాల్లో స్వాతంత్య్ర సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ 117వ జయంతి వేడుకలను శుక్రవారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కె.రమేష్ దీనదయాళ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఆర్‌ఐ రాధారెడ్డిలు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నడిగూడెంలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం, మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం దివంగత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్‌డి.ఇమామ్, ఎంపీఓ దుర్గాప్రసాద్, ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు మిట్టగణుపుల మోషె, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కొంపెల్లి గోపిరెడ్డి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పప్పుల వీరబాబు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు తీగల నరేష్, నాయకులు శ్రీనివాస్, వీరబాబు, నవీన్, దొంతిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

హుజూర్‌నగర్ : ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం హుజూర్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరెడ్డి, మేనేజర్ యాకుబ్‌పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ భవన్‌లో..

పట్టణంలోని బీసీ భవన్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం నాయకులు డి.శ్రీనివాసరావు, బి.గోవిందరావు, జి.దీప, వెంకటేశ్వర్లు, ఎం.సత్యనారాయణ, కె.వీరయ్య పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో..

పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీటీ నాగేందర్, ఆర్‌ఐలు సూర్యనారాయణ, షరీఫ్, సిబ్బంది శ్రీనివాస్, వీరబాబు, మోహన్, మధుసూదన్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

పట్టణంలోని టౌన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు బి.రామారావు, కస్తాల శ్రవణ్‌కుమార్, గల్లా వెంకటేశ్వర్లు, నాగయ్య, కిరణ్, శరత్, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, బాబు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : పట్టణంలోని అరిబండి భవన్‌లో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వర్‌రావు, టీడీపీ మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత ఇంజమూరి మల్లయ్య, చంద్రయ్య, నారాయణరెడ్డి, మధు, ప్రవీణ్‌కుమార్, నాగేశ్వర్‌రావు, నాగార్జున, సతీష్‌రెడ్డి, నగేష్, సోమయ్య, ఏసు తదితరులు ఉన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో..

గరిడేపల్లి : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వనజ, ఎంపీఓ మౌలానా, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లిలో..

మఠంపల్లి : మండల కేంద్రంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు ఏసుమల్ల రాములు, దేవపంగు ప్రసాద్, మేడి బుంగయ్య, సైదులు, శ్రీను, నరసయ్య పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, అధికారులు, సిబ్బంది



కోదాడలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



కోదాడ : బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నేరేడుచర్ల : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..



చిలుకూరు : హరిజనవాడలో..



హుజూర్‌నగర్ : బీసీ భవన్‌లో..



కోదాడ : సీపీఎం ఆధ్వర్యంలో..



హుజూర్‌నగర్ : తహసీల్దార్ కార్యాలయంలో..



మఠంపల్లిలో..



మునగాల : ఎంపీడీఓ కార్యాలయంలో..



నడిగూడెంలో..



కోదాడరూరల్ : తహసీల్దార్ కార్యాలయంలో..



గరిడేపల్లి : నివాళులర్పిస్తున్న అధికారులు

వైభవంగా నాంచారమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం



యాగం చేస్తున్న భక్తులు

నడిగూడెం : మండలంలోని సిరిపురంలో శుక్రవారం ఎరుకల కులస్తుల కుల దైవం నాంచారమ్మ, యల్లమ్మ, పోతరాజుల విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాన్ని వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో యాగం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

ఈద్గా వద్ద సౌకర్యాలు కల్పించాలి



ఈద్గా ఆవరణను పరిశీలిస్తున్న ముస్లిం నాయకులు

హుజూర్‌నగర్ : రంజాన్ పండుగ నేపథ్యంలో హుజూర్‌నగర్‌లోని ఈద్గా వద్ద మౌలిక సౌకర్యాలు కల్పించాలని పలువురు ముస్లిం నాయకులు కోరారు. శుక్రవారం పట్టణంలోని ఉస్మానియా మసీద్‌లో నమాజ్ అనంతరం వారు ఈద్గాను సందర్శించి మాట్లాడారు. ఈద్గాలో పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలని, ప్రార్థన సమయంలో ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కోసం శామియానాలు, తాగునీరు, తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. ట్రాఫిక్ అంతరాయం చూడాలని అన్నారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు ఎస్‌కే బాజీ ఉల్లా, ఎస్‌కే మన్సూర్ అలీ, ఎస్‌కే.సైదా, ఎండీ గౌస్ ఖాన్, ఎస్‌కే.మజీద్, రజబ్ అలీ, జానీ పాషా, హసన్ మియా, ఇబ్రహీం, జానిమియా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కుంకుమార్చన



ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో సహస్ర నామ కుంకుమార్చనను అర్చకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, సహస్ర కుంకుమార్చన, ఆరాధన, స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం, మంగళాశాసనం, గోమాతకు పూజ, తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఈఓ లక్ష్మణరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపి లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్ చార్యులు, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

తుక్కుగూడ సభను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్ : హైదరాబాద్‌లోని తుక్కుగూడలో శనివారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, గెల్లి రవి, దొంతగాని శ్రీనివాస్, కస్తాల శ్రవణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇందిరాభవన్‌లో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తుక్కుగూడ సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గేతో పాటు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలు కాంగ్రెస్ హామీల మేనిఫెస్టో విడుదల చేస్తారని చెప్పారు. సమావేశంలో నాయకులు గల్లా వెంకటేశ్వర్లు, జక్కుల మల్లయ్య, గౌట్టె వెంకట్రామయ్య, రాజానాయక్, యోహాన్, ఎల్.నాగేశ్వరరావు, కె.వెంకటేశ్వర్లు, బి.జైలు, వి.కృష్ణ, రామ్మూర్తి, ఎం.సత్యనారాయణ, జ్ఞానయ్య, శ్రీనివాస్, రాము, కోటమ్మ, సావిత్రి, ఫణికుమారి, సౌజన్య, సైదులు, రాములు, శ్రీనివాస్, శంబయ్య, సతీష్, గురవయ్య, అరవింద్‌రెడ్డి, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, వెంకటనారాయణ, మట్టయ్య, జగన్, భాస్కర్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు



గరిడేపల్లిలో లీక్ అవుతున్న భగీరథ పైప్‌లైన్

గరిడేపల్లి : మిర్యాలగూడ నుంచి సూర్యాపేట వెళ్లే మిషన్ భగీరథ పైప్ లైన్ గరిడేపల్లి పరిధిలో గత రెండు నెలలుగా లీక్ అవుతోంది. దీంతో తాగు నీరు వృథాగా పోతోంది. ఈ విషయమై అధికారులకువిన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే ప్రస్తుతం తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారు. ఈ అయినా నీటి వృథాపై అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు స్పందించి పైప్‌లైన్ లీకులను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గడ్డివాము దగ్ధం

చిలుకూరు : గుర్తుతెలియని వ్యక్తులు గడ్డివాముకు నిప్పు అంటించడంతో 5ఎకరాల గడ్డి దగ్ధమైన ఘటన శుక్రవారం చిలుకూరులో చోటు చేసుకుంది. బాధితులు రైతు తెలిపిన వివరాలు.. మండల కేంద్రానికి చెందిన సిద్దల రాంబాబు 5ఎకరాల గడ్డిని వాముగా ఏర్పాటు చేసుకున్నాడు. గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం నిప్పుఅంటించడంతో ఒక్కసారిగా మంటలు లేచ్చాయని వెంటనే గమనించి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో వారు వచ్చి మంటలను అదుపుచేసేలోపు అప్పటికే పూర్తిగా దగ్ధమైనట్లు, దీంతో సుమారు రూ.60వేలకు పైగా నష్టం వాటిల్లినట్లు వాపోయాడు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతు తెలిపారు.

బాధిత కుటుంబాలకు జగదీష్‌రెడ్డి పరామర్శ

సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లక్ష్మీనాయక్ తండా సర్పంచ్ సూర్యనాయక్ సతీమణి లూనావత్ రుక్కమ్మ మృతదేహానికి శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో జెడ్పీ వైస్‌చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ జీడి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

సాగర్ జలాలతో ఉపశమనం

మోతె : పాలేరు రిజర్వాయర్‌కు ప్రభుత్వం సాగర్ జలాలు విడుదల చేయడంతో మోతె మండల వాసులకు కొంతమేర ఉపశమనం లభించింది. పాలేరు రిజర్వాయర్‌కు తలాపున ఉన్న మండలంలోని చెరువులు, కుంటలకు వాగు ద్వారా నీరు వచ్చి చేరుతోంది. దీంతో తుమ్మగూడెం, నేరడవాయి, అన్నారిగూడెం, ఉర్లుగొండ, రావికుంట తండా, నర్సింహాపురం, గొల్లగూడెం, బోడబండ్ల గూడెం గ్రామాల పరిధిలోని ప్రజల తాగు నీటి సమస్య, పశువుల దాహార్తి తీరుతుందని పలువురు మండలవాసులు అంటున్నారు. పాలేరుకు నీటిని విడుదల చేసినందుకు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

హుజూర్‌నగర్ : విరిగిన విద్యుత్ స్తంభాలను మార్చుతున్నందున పట్టణంలోని గోవిందపురంలో శనివారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాంప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

మునగాల : మండల కేంద్రంలో ముస్లింలకు శుక్రవారం రాత్రి ప్రముఖ ఆర్‌ఎంపీ వైద్యుడు ఆంతోటి చంద్రమౌళి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ ప్రతియేటా తాను మతాలకతీతంగా ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ విందులో పాల్గొన్న ముస్లిం మతపెద్దలు చంద్రమౌళికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇష్టానుసారంగా మట్టి తవ్వకం

చిలుకూరు : నారాయణపురం గ్రామంలోని చెరువుల్లో ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారని, మట్టిని ఒక లెవల్‌లో తవ్వేలా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదులు అన్నారు. శుక్రవారం ఆయన చిలుకూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చెరువులో మట్టి తోలుకోమని ప్రభుత్వమే చెప్పిందని కానీ ఇరిగేషన్ శాఖ సిబ్బంది అక్రమంగా డబ్బులు వసులు చేస్తున్నారని ఆరోపించారు. చెరువులో మట్టి తోలుకునేందుకు కేవలం రైతులకు మాత్రమే అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

హరితహారం చెట్లు బుగ్గిపాలు



ముకుందాపురం శివారులో జాతీయ రహదారి పక్కన దగ్ధమైన చెట్లు

- ఆకతాయిల చేష్టలతో చెట్లు దగ్ధం
- హైవే సిబ్బంది గస్తీ ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రజలు

మునగాల : కోదాడ – విజయవాడ జాతీయ రహదారి పక్కన నాటిన హరితహారం మొక్కలు కొందరు ఆకతాయిల చేష్టల వల్ల బుగ్గి అవుతున్నాయి. ప్రయాణికులు సిగరేటు కాల్చి రహదారి పక్కన పడేస్తుండడంతో రాలిన చెట్ల ఆకులకు అంటుకొని మొక్కలు, చెట్లు కాలిపోతున్నాయి. గత ఆదివారం మండలంలోని ముకుందాపురం –ఆకుపాముల గ్రామాల మధ్యలో రహదారి పక్కన ఉన్న చెట్లు పదుల సంఖ్యలో కాలిపోయాయి. తిరిగి గురువారం ఇదేవిధంగా నిప్పు అంటుకొని రహదారి పక్కనే ఉన్న 50 చెట్లు కాలిపోగా జాతీయ రహదారి సిబ్బంది స్పందించి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పారు. రహదారిపై ప్రయాణించే వారు సిగరేటు కాల్చి వేయడం మూలంగానే ఈ అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలుస్తోంది. కావున జాతీయ రహదారి సిబ్బంది ప్రస్తుత వేసవి పూర్తయ్యేవరకు రహదారిపై నిరంతరం పర్యవేక్షణ చేపడితే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయిని పలువురు అభిప్రాయపడుతున్నారు.

గస్తీ ఏర్పాటు చేయాలి



“ జాతీయ రహదారి పక్కన హరితహారం పథకం కింద నాటిన మొక్కలు కొందరు ఆకతాయిల వల్ల అగ్గితో బుగ్గి అవుతున్నాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో చెట్లు కాలిపోయాయి. నివారణ కోసం జాతీయ రహదారి వెంట హైవే సిబ్బంది నిరంతరం గస్తీ చేపట్టి మొక్కలను కాపాడాలి.

– ముస్కుల సైదిరెడ్డి, ముకుందాపురం

సైదులు మృతి పార్టీకి తీరని లోటు

మునగాల : మండలంలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు వీరబోయిన సైదులు మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం సైదులు అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన మృతదేహంపై నాయకులు ఆ పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య, నందిగామ సైదులు, న్యూడెమొక్రసీ నాయకులు ధరావత్ రవి, మాజీ సర్పంచ్ వక్కంతుల ప్రభాకర్, గ్రామపెద్దలు రావులపెంట వెంకన్న, రత్నరాజు, శంభయ్య, బ్రహ్మం, వెంకటనారాయణ పాల్గొన్నారు.

సాగర్ నీటితో చెరువులు నింపాలి

చిలుకూరు : భూగర్భ జలాలు పడిపోయి నీటి కోసం ప్రజలు అల్లాడుతున్నందున పాలేరు రిజర్వాయర్‌కు విడుదల చేసిన సాగర్ నీటితో మండలంలోని చెరువులను నింపాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకుడు వేనేపల్లి ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం చిలుకూరులో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.